క్లుప్తంగా

గాంధీ జయంతి నుంచి ప్లాస్టిక్ కవర్లు కనిపించొద్దు

మిర్యాలగూడ : గాంధీ జయంతి నుంచి మిర్యాలగూడలో ప్లాస్టిక్ కవర్లు కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ప్లాస్టిక్ కవర్ల తయారీ వ్యాపారస్తులతో, హోల్‌సేల్, రిటేల్ వ్యాపారస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నియంత్రించేందుకు వ్యాపారస్తుల సహకారం అవసరమన్నారు. భూమిలో సులువుగా కరిగిపోయే కంపోస్టబుల్ కవర్లు తయారు చేయాలని సూచించారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి నుంచి మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలు ఎక్కడ జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దు : సీఐ కరుణాకర్

మిర్యాలగూడ అర్బన్ : విద్యార్థులు మాదకద్రవ్యాల జోలికి వెళ్లి జీవితాలు ఆగం చేసుకోవద్దని వన్ టౌన్ సీఐ కరుణాకర్ అన్నారు. గురువారం మిషన్ పరివర్తన్‌లో భాగంగా సోషల్ వెల్ఫేర్ పాఠశాల, కళాశాల విద్యారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం సైబర్ నేరాలు, ర్యాగింగ్ వంటి అంశాలపై ఉన్న చట్టాలు తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

అడవిదేవులపల్లి : పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై స్థానిక బస్టాండ్ వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అంజి, ఎండీ నాజర్ తదితరులున్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని 8,9 వార్డులలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాదినేని శ్రీనివాస్‌రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం దిశగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, నాయకులు బంటు సైదులు, రేపాల పురుషోత్తంరెడ్డి, సీతారాంరెడ్డి, వెంకటరమణ, శివ, శంకర్, అజయ్, లక్ష్మారెడ్డి, కంచుకొమ్ముల వేణు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి ఎస్ఐగా శేఖర్ బాధ్యతల స్వీకరణ

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి ఎస్ఐగా శేఖర్ గురువారం బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న హరిబాబు సీఐ పదోన్నతిపై వెళ్లగా ఆయన స్థానంలో మిర్యాలగూడ వన్ టౌన్ ఎస్ఐగా పని చేస్తున్న శేఖర్‌ను అడవిదేవులపల్లి ఎస్ఐగా బదిలీ చేశారు. నూతనంగా బాధ్యతలను స్వీకరించిన ఎస్ఐ శేఖర్‌కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



మిర్యాలగూడ : ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, వీరేశం, డీసీసీ అధ్యక్షుడు



దేవరకొండ : ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

మిర్యాలగూడ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం పట్టణంలోని సాగర్‌రోడ్డులోగల చాకలి ఐలమ్మ విగ్రహానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఐలమ్మ పాల్గొని దొరల ఆగడాలను ఎదురించిందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధురాలు ఐలమ్మ

దేవరకొండ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. గురువారం ఐలమ్మ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరాజ్‌ఖాన్, యూనూస్, రహత్‌అలీ, జాన్‌యాదవ్, పున్నవెంకటేశ్వర్లు, రుక్మారెడ్డి, వెంకటేష్‌గౌడ్, శిరందాసు కృష్ణయ్య, వేణుధర్‌రెడ్డి, తదితరులున్నారు. అలాగే పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో నాయకులు చింతపల్లి సుభాష్,వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, మధు, ప్రభాకర్‌రావు, ఇలియాస్ పటేల్, తదితరులున్నారు. అలాగే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేష్ ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పగిళ్ల రాము, నేతాళ్ల వెంకటేష్, గుండాల అంజయ్య, జల్దా భాస్కర్, ఛండీశ్వర్ రెడ్డి శంకర్ ఉన్నారు.

మిర్యాలగూడ టౌన్ : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మహ్మద్ యూసుఫ్‌తో కలిసి మున్సిపల్ చైర్మన్ ఆమె చిత్రటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ జ్ఞానేశ్వరీ, టీఎంసీ పాతేపాక బక్కయ్య, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణలతో పాటు అధికారులు, సిబ్బంది తదితరులున్నారు. అలాగే బీజేపీ, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నాయకులు జగదీష్‌చంద్ర, రవినాయక్, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : తెలంగాణ రైతాంగ సాయుధపోరాటయోధురాలు,వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శివ మాచి సహకార సంఘం ఆధ్వర్యంలో ఘడియ గౌరారం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే యాదగిరిరావు ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గిరి, మాజీ సర్పంచ్ విద్యాసాగర్ రావు, నరేందర్ రావు సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఐలమ్మకు నివాళి

నాగార్జునసాగర్ : రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలిఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ ,సాగర్ ఎస్ఐ సంపత్ గౌడ్ లు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రం, రజక సంఘం నాయకులు జంగయ్య, కృష్ణయ్య, శరత్‌రెడ్డి, శ్రీనివాస్, బలరాం, వెంకటేశ్వర్లు, వల్లపు రెడ్డి, విష్ణుమూర్తి, చంద్రమౌళి నాయక్ పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : ఉమ్మడి పెద్దఅడిశర్లపల్లి మండలంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు అర్వపల్లి నర్సింహా, శ్యాం, రవి, పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : చాకలి ఐలమ్మ జయంతిని గురువారం కొండమల్లేపల్లిలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి చౌరస్తా వద్ద ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు భూతరాజు సత్తయ్య, భూతరాజు అంజి, దాసు, లింగం తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండ : ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



చింతపల్లి : గడియా గౌరారంలో..

హాలియా : ఐలమ్మ జయంతి వేడుకల సందర్భంగా గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఐలమ్మ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల ఇంచార్జి ప్రిన్స్‌పాల్ డాక్టర్ యాదగిరి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, కౌన్సిలర్ శ్రీనివాస్. మున్సిపల్ మేనేజర్ రషీద్, టౌన్ ప్లాన్ ఆఫీసర్ సోమయ్య, మున్సిపల్ సిబ్బంది, ఐకేసీ కోఆర్డినేటర్ మాదవి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ కాంతయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

త్రిపురారం : నిడమనూరు, త్రిపురారం మండలాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం చాకలి ఐలమ్మ జయంతిని అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రమీలా, సూరింటెండెంట్ దయాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, జూనియర్ అసిసెంట్ నర్సింహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను గురువారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి డిప్యూటీ తహసీల్దార్ నాగమణి పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిండి : మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ రాగ్యా నాయక్, ఎంపీడీవో కార్యాలయ సూపరిండెంట్ డానియల్,ఆర్ఐ. శ్యామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నాగార్జున సాగర్ : హిల్‌కాలనీలో..



తిరుమలగిరి(సాగర్): తహసీల్దార్ కార్యాలయం వద్ద..



కొండమల్లేపల్లి : రజక సంఘం ఆధ్వర్యంలో..



హాలియా : డిగ్రీ కళాశాలలో..



మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న చైర్మన్ భార్గవ్, సిబ్బంది



హాలియా : ఐలమ్మ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి, సిబ్బంది



మిర్యాలగూడ అర్బన్ : సీపీఎం కార్యాలయంలో..

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

మిర్యాలగూడ టౌన్ : మున్సిపల్ సాధారణ సమావేశం ఈ నెల 27న చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు కమిషనర్ మహ్మద్ యూసుఫ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో వివిధ అంశాలపై పూర్తి స్థాయిలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. కౌన్సిల్ సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు. అదే విధంగా అధికారులు హాజరుకావాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

త్రిపురారం : మండలంలోని కంపాసాగర్ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్, కళాశాలలో టీచర్ల సాధరాణ బదిలీల్లో భాగంగా ఖాళీగా ఉన్న పీజీటీ-తెలుగు(హెచ్‌బీటీ) పోస్టుకు తాత్కాలిక పద్ధతిన దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తొమ్మిది, పది, ఇంటర్ ద్వితీయ, తృతీయం విద్యార్థులకు తెలుగు బోధించాల్సి ఉంటుందని ఎమ్ఏ తెలుగు(టీపీటీ లేదా బీఈడీ తెలుగు మెథడాలజీ అర్హత కలిగిన అభ్యర్థులు 28వ తేదీ సాయంతం నాలుగు గంటల వరకు మోడల్ స్కూల్‌లో దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు.

బైక్‌ను ఢీకొన్న కారు

కొండమల్లేపల్లి : ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకుడిని కారు ఎదురుగా ఢీకొనడంతో యువకుడికి గాయాలైన ఘటన బుధవారం అర్ధరాత్రి కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన బోడ బలరాం కొండమల్లేపల్లి పట్టణంలోని ఒక కిరాణ దుకాణంలో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి పని ముగించుకొని తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా ఎదురుగా వసుతన్న కారు ఢీ కొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో బలరాం కాలు ఫాక్చర్ కావడంతో చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. కాగా ఈ ప్రమాద ఘటనకు సంబంధించి తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.

దాతల సహకారం అభినందనీయం

మిర్యాలగూడ టౌన్ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు అందజేస్తున్న సహకారం అభినందనీయమని స్థానిక జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్ అన్నారు. గురువారం స్థానిక పాఠశాల క్రీడాకారులకు ఫిజికల్ డైరెక్టర్ కన్నబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆయన శిష్యుడు హరిప్రసాద్ సౌజన్యంతో క్రీడాకారులకు దుస్తులను అందజేశారు. అదే విధంగా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరిసరాలను శుభ్రం చేశారు.

జాతీయ స్థాయి పరీక్షలో మొదటి స్థానం దక్కాలి

నాగార్జునసాగర్ : నవంబర్ మాసంలో జాతీయ స్థాయిలో ప్రాథమిక పాఠశాల స్థాయిలో నిర్వహించే 3వతరగతి గణిత పరీక్షలో తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచేలా గణిత బోధన జరగాలని పెద్దవూర ఎంఈఓ తరి రాము అన్నారు. గురువారం నాగార్జునసాగర్ హైలాన్‌కాలనీలోని ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాలలో పెద్దవూర మండల కాంప్లెక్స్ సమావేశంలో ప్రాథమిక పాఠశాలల హెచ్ఎం ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎన్ఓ పి.శేషు, వెల్మగూడెం కాంపెక్స్ హెడ్ మాస్టర్ శ్రీనివాస్,ఆర్పీలు దుర్గాప్రసాద్, దేవేందర్, నరేందర్, నర్సింహా, సీఆర్‌పీలు పరమేశ్ ఉన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం



డీఏవీ పాఠశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

నాగార్జునసాగర్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పర్యావరణాన్ని కాపాడి, నందికొండను స్వచ్ఛనందికొండగా మార్చుదామంటూ గురువారం డీఏవీ పాఠశాలలో విద్యార్థులంతా ముక్తకంఠంతో ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛతా హీ సేవ (ఎస్‌హెచ్ఎస్)-2024 కార్యక్రమంలో భాగంగా నందికొండ మున్సిపాలిటీ అధికారులు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు మొక్కలు నాటాలని పర్యావరణ ఇంజనీర్ బాలాజీనాయక్ పిలుపునిచ్చారు. అనంతరం ఈ అంశాలపై వారికి వ్యారచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ వాసుదేవ్, పాఠశాల ఉపాధ్యాయులు, మున్సిపాలిటీ వార్డు అధి కారి మేష్యానాయక్, పాల్గొన్నారు.

హాలియా : పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగస్వాములుకావాలని హాలియా మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి అన్నారు. గురువారం స్థానిక శ్రీ శ్లోక పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అంతకముందు పాఠశాలలో మొక్కలు నాటిప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఆంజనేయులు, మున్సిపల్ మేనేజర్ రషీద్, ఎన్విరాన్మెంటల్ స్కూల్ డైరెక్టర్ నవీన్, విల్సన్, సిద్దికి, సిబ్బంది ఉన్నారు.

హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

వేములపల్లి(మాడుగులపల్లి) : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని సీపీఎ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సూధకర్‌రెడ్డి అన్నారు. గురువారం మాడుగులపల్లి మండలంలోని పాములపాడులో ఏర్పాటు చేసిన గ్రామశాఖ మహాసభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం రైతులందరికీ ఒకే విడతలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి, అధికారంలోకి రాగానే లేనిపోని కొర్రీలు పెట్టిందన్నారు. వెంటనే ప్రభుత్వం రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీని అమలు చేయాలని, రైతుభరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని అందించి రైతులను ఆదుకోవాలన్నారు. అదేవిధంగా పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించాలన్నారు. కేంద్రంలో బీజేపీ మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేష్, మండల కార్యదర్శి శ్రీనివాస్, శ్రీకర్, నాగమణి, అశోక్‌రెడ్డి, గోవర్ధని, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో మార్పు



దేవరకొండ : ఎంకేఆర్ గ్రాడ్యుయేషన్ డే లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అవసరమని, చదువు సమాజంలో మార్పు సాధ్యమవుతుందని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. గురువారం దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన 10వ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్య సాధనకు కృషిచేయాలన్నారు. ఎంకేఆర్ కళాశాలలో విద్యను అభ్యసించిన ఎంతో మంది నేడు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు. విద్యార్థులు చదువుతో పాటు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవి, ఎంజీయూ రిజిస్ట్రార్ రవి, ప్రొఫెసర్ చెన్నప్ప, ధనంజయ్య, శ్యాంసన్, రాజేష్, గౌరీశంకర్, సిరాజ్‌ఖాన్, సురేష్‌గౌడ్, జాన్‌యాదవ్, వేణుధర్‌రెడ్డి, శిరందాసు కృష్ణయ్య, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడల అభివృద్ధికి పెద్దపీట

చింతపల్లి : విద్యతోపాటు క్రీడలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండలంలోని కురుమేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్న విజేతలకు గురువారం ఆయన బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేవరకొండ డివిజన్‌లో స్టేడియం నిర్మాణం కోసం కృషి చేస్తానన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి కోసం రూ.48 లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అనంతరెడ్డి ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి వాజ్దేవరావు మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగభూషణం, మాజీ జెడ్పీటీసీలు నరసింహ యాదవ్,హరిలాల్ నాయక్ పాల్గొన్నారు.



డిండి :108 వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

మంచినీటి పైప్‌లైన్ ప్రారంభం

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండలం చెన్నారంలో నూతనంగా నిర్మించి మంచినీటి సరఫరా పైప్‌లైన్‌ను గురువారం ఎమ్మెల్యే బాలునాయక్ ప్రారంభించి మాట్లాడారు.నియోజకవర్గంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరు వేమన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ ఎంఏ.సిరాజ్‌ఖాన్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

డిండి : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. గురువారం మండలానికి నూతనంగా మంజూరైన 108 అబులెన్స్ వాహనాన్ని స్థానిక పీహెచ్‌సీలో ఆయన జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. అనతరం మండల పరిధిలోని వావిల్‌కొల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసే పల్లె దవాఖాన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వర రావు, మండలాధ్యక్షుడు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్.శైలి.నాయకులు సిరాజ్ ఖాన్,గడ్డమీది సాయికుమార్, కాశన్న, భాస్కర్‌రెడ్డి, నూకం వెంకటేష్, శ్రీనివాస్‌గౌడ్, పాల్గొన్నారు.

పంటల రక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి

గుర్రంపోడు : ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నుంచి పంటల రక్షణకు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయాధికారి కంచర్ల మాధవరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని గుర్రంపోడు, ముల్కలపల్లి, పోచంపల్లి గ్రామాల్లో పత్తి, వరి పొలాలను ఆయన పరిశీలించారు. ముంపుకు గురైన పత్తి చేలు కోలుకోవడానికి 10 గ్రాముల 19.19.19 లేదా 10 గ్రాముల 13.0.45 నీటిలో కరిగే ఎరువులను లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలని అన్నారు. అదే విధంగా వర్షాలు తగ్గిన వెంటనే ఎకరాకు 25కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ ఎరువులను మొక్కకు 5 సెంటిమీటర్ల దూరంలో వేసుకోవాలన్నారు. వేరుకుళ్లు తెగులు నివారణకు 3గ్రాములు కాపర్‌ఆక్సీక్లోరైడ్ లేదా ఒక గ్రాము కార్బండిజమ్‌ను లీటరు నీటిలో కలిపి తెగులు సోకిన మొక్కల చుట్టూ వారం వ్యవధిలో రెండు సార్లు పోయాలన్నారు. మెగ్నీషియం లోపం ఉన్నట్లయితే పది గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని అన్నారు. వరిలో బ్యాక్టీరియా ఆకుఎండు తెగులు సన్నరకానికి సోకుతుందని, దీని నివారణకు పైపాటుగా వేసే నత్రజని ఎరువు వేయటాన్ని తాత్కాలికంగా నిలిపి వేయాలని అన్నారు. అలాగే రేషన్ కార్డులు లేని రైతుల రుణమాఫీ కొరకు కుటుంబ నిర్ధారణకు ఆధార్ కార్డులతో ఏఈఓలను సంప్రదించలని కోరారు.

సొంత ఖర్చులతో కాలువ పూడిక తీత పనులు



డీ 25 కాల్వలో పూడిక తీయిస్తున్న ఆంజద్

హాలియా : అనుముల మండలంలోని మారేపల్లి గ్రామ సమీపంలో ఉన్న డీ-25 కాల్వ పూడిపోయి రెండేళ్లుగా కాల్వ చివర ఉన్న పంటపొలాలకు సాగునీరందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఏ హరూన్ ఆంజద్ తన సొంత ఖర్చులు సుమారు రూ. 50వేలతో ఎఎమ్మార్పీ ప్రాజెక్టు డీ 25 పంట కాల్వ పూడిక తీత పనులను గురువారం జేసీబీతోచేపట్టారు. పంట కాల్వలో పేరుకుపోయిన పూడికతో పాటు కంపచెట్లను తొలంగించారు. పంట కాల్వ పూడిక తీత పనులు పూర్తయితే గుర్రంపోడు మండలంలోని తుర్కపల్లి, అజలాపురం, అన్నారం, అనుముల మండలంలోని మారేపల్లితో పాటు పది గ్రామాల రైతులకు ఎంతో మేలు జరగనుందని ప్రముఖ న్యాయవాది ఆంజద్ తెలిపారు.

బహుమతుల ప్రదానం

హాలియా : భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) నాగార్జున సాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజులుగా హాలియా ఉన్నత పాఠశాల్లో నిర్వహించిన నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ఎంఈఓ గుండా కృష్ణమూర్తి, కేవీపీఎస్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీను, నరేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోటేష్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ టీచర్ షర్ఫొద్దీన్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగదీశ్, కోరే రమేష్, పీడీ వెంకట్రామ్ రెడ్డి, పీఈటీలు రమేష్, పాల్గొన్నారు.

అనుముల ఎంఈఓగా కృష్ణమూర్తి

హాలియా : అనుముల మండల నూతన విద్యాధికారిగా గుండా కృష్ణమూర్తి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గురువారం వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంపెక్స్ హెచ్ఎం ముడుసు ప్రకాశ్, ఆర్‌పీలు పాషా, నర్సిరెడ్డి, ఎఫ్‌పీఎస్‌టీ ఫోరం సభ్యులు రేపాల అశోక్, ఎస్ శ్రీనివాస్ యాదవ్, పాంపాటి అరవింద్, సీహెచ్ వెంకట్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రామకృష్ణ, నిర్మల, సీఆర్‌పీ పగిడిమర్రి శ్రీను పాల్గొన్నారు.

స్టీల్ ఫ్యాక్టరీ వద్దంటూ గ్రామస్తుల నిరసన



ఎమ్మెల్యే బాలు నాయక్‌ను అడ్డుకుంటున్న గ్రామస్తులు

చింతపల్లి: మండల పరిధిలోని కుర్మేడ్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్టీల్ ఫ్యాక్టరీ వద్దంటూ ప్రారంభోత్సవానికి వచ్చిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ గురువారం గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామానికి సమీపంలోని స్టీల్ ఫ్యాక్టరీ ప్రారంభానికి గురువారం రాత్రి వెళ్తుండగా గ్రామ మధ్యలోనే గ్రామస్తులు ఎమ్మెల్యే కాన్వాయ్‌ను అడ్డుకున్నారు. ఈ ఫ్యాక్టరీ గ్రామానికి సమీపంలో ఉండడంతో ఫ్యాక్టరీ నుండి వెలువడే విషవాయువుల వల్ల ప్రజలు అనారోగ్యం పాడిన పడే ప్రమాదం ఉందని ఎమ్మెల్యేకు విన్నపించుకున్నారు. గ్రామానికి సమీపంలో ఉన్న ఫ్యాక్టరీని ప్రారంభించొద్దని ఎమ్మెల్యేకు తెలిపారు. దీంతో చేసేదిలేక ఎమ్మెల్యే వేనుదిరిగి వెళ్లిపోయారు.